క్లుప్తంగా

కుష్ఠు వ్యాధి నివారణపై అవగాహన



సిరికొండ: మండల కేంద్రంలో సోమవారం జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా స్పర్శ్ లెప్రసి అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. కుష్ఠు వ్యాధి నివారణ గురించి, వ్యాధిని గుర్తించడం, వ్యాధి లక్షణాల గురించి మెడికల్ ఆఫీసర్ అరవింద్ ప్రజలకు వివరించారు. సిబ్బంది రమేష్, నరేందర్, తార, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

నిధుల ప్రొసీడింగ్ కాపీ అందజేత



ధర్పల్లి: మండలంలోని గోవింద్‌పల్లిలో ముదిరాజ్ కులస్తులకు కల్యాణ మండపం నిర్మాణం కోసం రూ.10లక్షల నిధుల ప్రొసీడింగ్ కాపీని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అందజేశారు. గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘ సభ్యులు సోమవారం జిల్లాకేంద్రంలో టీఎస్ ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిశారు. నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, నాయకులు మహిపాల్ యాదవ్, గోలెందాస్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల పరిశీలన

జక్రాన్‌పల్లి: మండలంలోని బాలానగర్‌లో మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేసిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో లక్ష్మణ్ సోమవారం పరిశీలించారు. హెచ్ఎం సునీత, ఎస్ఎంసీ చైర్మన్ సంతోష్, నాయకులు కుంచాల రాజు, ఈశ్వర్ పాల్గొన్నారు.

పరీక్షలంటే భయం వీడాలి




మోపాల్(నిజామాబాద్‌రూరల్): విద్యార్థులు పరీక్షలంటే భయాన్ని వీడి, ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, వక్త రవీందర్ సూచించారు. నగరశివారులోని బోర్గాం(పి)లోగల మోటాటిరెడ్డి కల్యాణ మండపంలో సోమవారం ట్రస్మా ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలపై అవగాహన కల్పించారు. వివిధ సబ్జెక్టుల వారీగా, విషయ నిపుణులతో సందేహాలను నివృత్తి చేశారు. ట్రస్మా అధ్యక్షుడు ఈగ శ్యాంసుందర్‌రెడ్డి, నగర అధ్యక్షుడు రఘు, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి హన్మండ్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఈటలకు ఘన స్వాగతం



ఇందల్వాయి/సుభాష్‌నగర్: ఆర్మూర్‌లో జరిగిన బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు సోమవారం గన్నారం వద్ద పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికా రు. అనంతరం పెద్దమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. రూరల్ బీజేపీ ఇన్‌చార్జి కులాచారి దినేష్, ఎంపీపీ గద్దె భూమన్న, నాయిడి రాజన్న, సర్పంచ్ మోహన్‌రెడ్డి, చిన్ను పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ, కార్పొరేటర్లు కలిశారు.



విద్యార్థినికి అభినందన

నిజామాబాద్‌నాగారం: జనవరి 22 నుంచి 27 వరకు గజ్వేల్‌లో ఖేలో ఇండియా నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్ –17 ఐడబ్ల్యూఎల్ ఫుట్‌బాల్ లీగ్‌లో నిజామాబాద్ తరఫున అభ్యాస స్కూల్ విద్యార్థిని సాయి సమీక్ష పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబర్చింది. సోమ వారం విద్యార్థిని పాఠశాల కరెస్పాండెంట్ చెన్నా శ్రీనివాస్, పీఈటీ నాగరాజు అభినందించారు.

మహాత్మాగాంధీకి ఘన నివాళి



నగరంలోని పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీపీఐ నేతలు



గాంధీచౌక్‌లో గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ సిటీ: జాతిపిత మహాత్మా గాంధీకి కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. సోమవారం గాంధీ వర్ధంతి సందర్భంగా నగరంలోని పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అలాగే గాంధీచౌక్‌లో గాంధీ విగ్రహానికి పీసీసీ కోశాధికారి, మాజీమంత్రి పి సుదర్శన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర పూర్తయిన సందర్భంగా నగరంలోని పార్టీ కార్యాలయంపై జాతీయ జెండాను మానాల మోహన్‌రెడ్డి ఎగురవేశారు. కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు గడుగు గంగాధర్, నగేష్ రెడ్డి, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, బాన్సువాడ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కాసుల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

ఖలీల్‌వాడి: నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో సోమవారం పార్టీ నాయకులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ.. మతసామరస్యం, లౌకికవాదం కోసం ప్రాణాలర్పించిన అహింసామూర్తి మహాత్మా గాంధీ అన్నారు. ఏఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, సీపీఐ జిల్లా నాయకులు ఓమయ్య, ముత్యాలు, హనుమండ్లు, రఘురాం, అంజలి, సుబోధ్ పాల్గొన్నారు.

సిరికొండలో..

సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో సోమవారం జాతిపిత మహాత్మగాంధీ 75వ వర్ధంతి, స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా గాంధీ చిత్ర పటానికి ప్రిన్సిపాల్ నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తెలంగాణ ప్రజా సైన్యం పార్టీ ఆవిర్భావం



పార్టీ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖలీల్‌వాడి: నగరంలోని వినాయక నగర్‌లోని అమరవీరుల స్తూపం సాక్షిగా తెలంగాణ ప్రజాసైన్యం పార్టీ సోమవారం ఆవిర్భవించింది. ఈసందర్భంగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఘనవిభూతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో దొరల పరిపాలనతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. ఉచిత వైద్యం, విద్య, నిరుద్యోగ రహిత రాష్ట్రంగా, ఆత్మహత్యలు లేని రైతురాజ్యం రావాలని, రైతులు రాజులు కావాలనేదే తెలంగాణ ప్రజాసైన్యం పార్టీ ముఖ్య ఉద్దేశమన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తామన్నారు. నాయకులు మహేష్ కుమార్, రాజశేఖర్, శ్రీకాంత్, శివ, పాల్తే కృపాజ్యోతి పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి స్కూల్ అభివృద్ధికి కృషి



కలెక్టర్ నారాయణరెడ్డిని ఆహ్వానిస్తున్న జక్రాన్‌పల్లి గ్రామస్తులు

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని లాలన వృద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షుడు, పారిశ్రామికవేత్త గడ్డం రాజారెడ్డి పేర్కొన్నారు. పాఠశాలలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేయూతనందించడంపై హర్షం వ్యక్తం చేశారు. అంతకుముందు ఆయన ఫిబ్రవరి 3న పాఠశాల అదనపు గదుల భూమి పూజ కార్యక్రమానికి కలెక్టర్ నారాయణరెడ్డిని ఆహ్వానించారు. సర్పంచ్ జక్కం చంద్రకళ బాల్‌కిషన్, ఎంపీటీసీలు తలారి మరియా సతీష్, గడ్డం గంగారెడ్డి, ఎంఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామాలయ బ్రహ్మోత్సవాల ఆహ్వానం అందజేత



ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఖిల్లా రామాలయ కమిటీ ప్రతినిధులు

డిచ్‌పల్లి: ఖిల్లా రామాలయ బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్సీ కవితకు సోమవారం ఖిల్లా రామాలయ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి ఆహ్వానించారు. నగరంలోని కవిత నివాసంలో మహేందర్‌రెడ్డి ఆహ్వానపత్రికను అందజేశారు. రేపటి నుంచి ఏడు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు రథోత్సవం రోజున కుటుంబ సభ్యులతో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ గడ్డం రాధాకృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ రవీందర్, విండో చైర్మన్ గజవాడ జైపాల్, ఎంపీటీసీ మానససాయి ఉన్నారు.

ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం

ఇందల్వాయి: జిల్లా పర్యటనకు వచ్చిన ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద మండల టీఆర్ఎస్ నాయకులు సోమవారం స్వాగతం పలికారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చెలివేరి దాసు, జాగృతి కన్వీనర్ బొడ్డు గంగాధర్, నాయకులు కుమార్,రఘు తదితరులు ఉన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

నిజామాబాద్‌నాగారం: ప్రస్తుతం రాజ్యాంగానికి, దాని లక్ష్యాలకు ప్రమాదం ఏర్పడిందని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం 'లౌకికవాద పరిరక్షణ' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ ఆశయాలైన సమాఖ్య విధానాన్ని, లౌకిక విధానాన్ని భావ ప్రకటనా స్వేచ్ఛను, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందన్నారు. నాయకులు సుధాకర్, అంజలి, రఘురాం తదితరులు ఉన్నారు.

సమాచారం..

నేడు పెద్దవాల్గోట్‌లో పశువైద్య శిబిరం

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మండల పశుసంవర్ధక శాఖ అధికారి బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా పశువులకు వైద్య పరీక్షలు చేసి, మందులను ఉచితంగా అందిస్తామని ఆయన తెలిపారు. శిబిరాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మల్కాపూర్(ఏ)లో కంటి వెలుగు శిబిరం

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం మల్కాపూర్(ఏ) గ్రామంలో నేటినుంచి కంటి వెలుగు శిబిరం ప్రారంభం కానుంది. గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో శిబిరం ఏర్పాటు చేయనున్నారు.

ఫిబ్రవరి 9న ఛలో హైదరాబాద్

ఖలీల్‌వాడి: రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 9న చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టినట్లు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పేర్కొన్నారు. నగరంలోని నాందేవ్‌వాడలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సోమవారం ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ.. చలో హైదరాబాద్ కార్యక్రమానికి జిల్లా నుంచి ఇల్లు లేని పేదలు తరలిరావాలని కోరారు. ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక జిల్లా నాయకులు పెద్ది వెంకట్రావు, నూర్జహాన్, శంకర్ గౌడ్, వెంకటేష్, లత, అనిల్, సాయిలు ఉన్నారు.

ఆధ్యాత్మికం

నేటి నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



సిరికొండ: మండలంలోని తూంపల్లి అటవీప్రాంతంలోగల ఎదురుకొండపై కొలువైన శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను మంగళవారం నుంచి గురువారం వరకు నిర్వహించనున్నట్లు సర్పంచ్ పల్లె బాలమణిమల్లేష్ సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దామన్నారు. అలాగే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

విద్యారంగానికి నిధులు కేటాయించాలి

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటయించాలని పీడీఎస్‌యూ నగర అధ్యక్షుడు నవీన్ డిమాండ్ చేశారు. నగరంలోని ఎన్ఆర్ భవన్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించే బడ్జెట్ సమావేశాల్లో 30% నిధులు విద్యారంగానికి కేటాయించాలన్నారు. అలాగే పెండింగ్‌లోని ఫీజు రియింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను చెల్లించాలన్నారు. నాయకులు అఫుర్, మహిపాల్, రాజేష్, సలీం, పవన్ పాల్గొన్నారు.

పంటపొలాల పరిశీలన





ధర్మారంలో పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు.. చింతలూర్‌లో..

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం గ్రామంలో వరి పంటపొలాలను సోమవారం ఏవో రాంబాబు పరిశీలించారు. వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఉన్నట్లు గుర్తించారు. నివారణకు ఎకరాకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 4జీ గుళికలు 8కిలోలు లేదా, క్లోరోట్రానిప్రోల్ 0.4జీ గుళికలు 4కిలోల చొప్పున వేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు గోపి, రమేష్, ధర్మారం గ్రామరైతులున్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని చింతలూర్‌లో వరి పంటలను ఏవో దేవిక సోమవారం పరిశీలించారు. పంట పొలాల్లో జింకు లోపం, మొగిపురుగు ఆశించినట్లు గుర్తించామని ఏవో తెలిపారు. జింకు లోప నివారణకు జింకుసల్ఫేట్, మొగి పురుగు నివారణకు కార్టాప్ హైడ్రాక్లోరైడ్ గుళికలు చల్లుకోవాలని రైతులకు సూచించారు. సర్పంచ్ సుకన్య ప్రసాద్, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్, ఏఈవో శివప్రసాద్ ఉన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి



ధర్నా చేస్తున్న జీపీ కార్మికులు

డిచ్‌పల్లి: గ్రామ పంచాయతీలో పనిచేసే కార్మికులకు కనీస వేతనం రూ.19,500 అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం వారు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు మురళి మాట్లాడుతూ.. జీపీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు కిషన్, అశోక్, రాజేశ్వర్, దుర్గా, నర్సయ్య, బాబ, బుచ్చవ్వ, భూమయ్య, అబ్బయ్య ఉన్నారు.

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు సరికావు



మాట్లాడుతున్న ధర్పల్లి సొసైటీ సభ్యులు

ధర్పల్లి: రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌పై బీజేపీ రూరల్ ఇన్‌చార్జి దినేష్ కులచారి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని సొసైటీ చైర్మన్ చెలిమెల మల్లికార్జున్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం ఆయన తన పాలకవర్గం సభ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గోవర్ధన్‌పై గెలుస్తానని, లేకుంటే తాను రాజకీయ సన్యాసం పుచ్చుకుంటానని దినేష్ చెప్పిన మాటపై కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. దినేష్ కులచారి పోటీ చేస్తే కనీసం డిపాజిట్ కూడా రాదన్నారు. దినేష్ డిపాజిట్ దక్కించుకుంటే ధర్పల్లి సొసైటీ పాలకవర్గంతో సహా అందరం రాజీనామా చేస్తామని సవాల్ విసిరారు. సొసైటీ వైస్ చైర్మన్ గున్నయ్య, డైరెక్టర్లు మలావత్ బాలు, సభావత్ శ్రీనివాస్, సాలేహా బేగం, పోతరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం హామీలను నెరవేర్చాలి

బోధన్: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన (ఎండీఎం) పథకం ఏజెన్సీ కార్మికులకు సీఎం కేసీఆర్ నెలకు రూ. 3వేల వేతనం అందజేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని సీఐటీయూ అనుబంధం మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవో రాజేశ్వర్‌కు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ.. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే మార్చి నుంచి సమ్మెకు వెళ్తామని వెల్లడించారు.

కఠిన చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఓ పాఠశాలలో విద్యార్థినిని లైంగికంగా వేధించిన టీచర్‌ను వెంటనే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన సంబంధిత పాఠశాలకు వెళ్లి ఘటన వివరాలను తెలుసుకున్నట్లుతెలిపారు. సదరు ఉపాధ్యాయుడిని విధుల నుంచి తొలగించాలని, లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,150	వెండి (కిలో)	71,300
22 క్యారెట్స్	53,600		– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	25	40
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	30	50	దోసకాయ	30	50
బీర్నిసుకాయ	30	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	35	50	గోబిపువ్వు	15	30
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	40	60
పుదీనా	40	60			– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్–1–పఠాన్ (హిందీ)–10.35,1.30,4.20 7.15,10.10
స్క్రీన్–2– వాల్తేరు వీరయ్య –10.20
వీరసింహారెడ్డి –1.20,4.30,10.30
హంట్–(తెలుగు)–7.40
స్క్రీన్–3– వాల్తేరు వీరయ్య –1.30,4.30,7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1 –పఠాన్ – (హిందీ),9.30,12.45 4.00,7.15,10.30
స్క్రీన్–2 పఠాన్–(హిందీ)–10.00,1.15 7.45,11.00 –పఠాన్–(తెలుగు).4.30
స్క్రీన్–3– వాల్తేరు వీరయ్య –10.15,1.35 7.20,10.40
–వాలెంటైన్స్ నైట్–(తెలుగు)–4.55
స్క్రీన్–4– హంట్–(తెలుగు),10.15,10.50
మల్లికాపురం(తెలుగు),1.15
వీరసింహారెడ్డి,3.50
వారసుడు,7.20

దేవి	వీరసింహారెడ్డి
నటరాజ్	పఠాన్(హిందీ)
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	ధమాకా
విజయ్	పఠాన్ (తెలుగు)

సంక్షిప్తం

మెడికవర్ ఆస్పత్రిలో ఓపీ సేవలు



నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆస్పత్రిలో సోమవారం ఓపీ సేవలను అందించే నూతన ఓపీ బ్లాక్‌ను ఆస్పత్రి ఉపాధ్యక్షుడు మేఘ చిట్కార ప్రారంభించారు. మెడికవర్ గ్రూప్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మహేష్ దెగ్లూర్కర్ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వరకు వెళ్లకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో ఇక్కడే సేవలను అందిస్తామన్నారు. అంతకుముందు వారు ఆస్పత్రి ఆవరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైద్యులు భూపతిరెడ్డి, సందీప్రావ్, రవికిరణ్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ న్యాయవాదికి సన్మానం

ఖలీల్‌వాడి: నూతనంగా ప్రభుత్వ న్యాయవాది, సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన శ్రీహరి ఆచార్య, యెండల ప్రదీప్‌ను సోమవారం భారత రాష్ట్ర సమితి లీగల్ సెల్ ఆధ్వర్యంలో సన్మానించారు. లీగల్ సెల్ బాధ్యులు కిరణ్ కుమార్‌గౌడ్, కర్షన్ గణేష్, శాస్త్రి, న్యాయవాదులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

బోధన్: బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ప్రకటించాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 43వ రోజు కొనసాగాయి. ఈసందర్భంగా పట్టణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల ఉద్యమానికి తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రీషియన్స్ అసోసియేషన్ మద్దతు తెలిపింది. అసోసియేషన్ సభ్యులు పలువురు రిలే దీక్షలో కూర్చున్నారు.

పన్ను వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలో పన్ను వ సూళ్ల కోసం సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు ఇన్‌చార్జి ఆర్వో శేఖర్ తెలిపారు. ఈసందర్భంగా మున్సిపల్ సిబ్బంది ఇంటింటి కి తిరుగుతూ ఆస్తి పనులు వసూలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మున్సిపల్‌కు సంబంధించిన మడిగెల అద్దె డబ్బులను, ఆస్తి పన్ను లు రూ.93వేలు వసూలు చేశామన్నారు. ఆర్ఐ దత్తత్రి, నర్సయ్య, అర్జున్, సంతోష్ తదితరు లు ఉన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను సోమవారం ఉప సర్పంచ్ మచ్చర్ల కిశోర్ రెడ్డి ప్రారంభించారు. గ్రామానికి చెందిన పైడి రాకేష్ రెడ్డి, గడ్డం భూమా రెడ్డి, సర్పంచ్ పూజిత కిశోర్‌రెడ్డి, ఎంపీటీసీలు గంగారెడ్డి, మహేందర్, ముక్తార్ ల్యాబ్ ఏర్పాటుకు రూ.లక్షను అందజేశారు.

పాఠశాలకు ఫ్యాన్ల వితరణ

బాల్కొండ: ముప్కాల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సోమవారం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ డీపీవో సంజీవ్ 5ఫ్యాన్లు, రిటైర్డ్ పీజీ హెచ్ఎం పుష్పనాథ్ రెండు ఫ్యాన్లను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.